క్లుప్తంగా

పంటలకు ప్రాణం పోసిన వర్షం

అశ్వారావుపేటరూరల్: మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షాలు లేకపోవడంతో రైతన్నలు పడిగాపులు పడుతుండగా, ఒక్కసారిగా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా గ్రామాల్లో వరి నారు చేతికందగా, నాట్లు వేసేందుకు వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలోనే భారీ వర్షం పడటంతో ముమ్మరంగా వరి నాట్లు వేసే పనులు వేగవంతం చేశారు. ఈ వర్షంతో వరి, పత్తి పంటలకు ప్రాణం పోసిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తుల వెల్లువ

దుమ్ముగూడెం: గృహలక్ష్మి పథకానికి మండల వ్యాప్తంగా గురువారం వరకు 5,990 మంది దరఖాస్తులు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ఇచ్చేందుకు ముందుకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునివ్వడంతో మండలంలో ఈ మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకున్నారు. ఆయా పంచాయతీల కార్యాలయంలో కార్యదర్శులకు, ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు.

మణుగూరు రూరల్: గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు గురువారం చివరిరోజు కావడంతో అభ్యర్థులు భారీ సంఖ్యలో మండలపరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 2,676 దరఖాస్తులు కార్యాలయంలో సమర్పించారు.

14న సర్వసభ్య సమావేశం

గుండాల: ఈనెల 14న మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని, పనులపై నివేదికలను ముందస్తుగానే కార్యాలయంలో అందించాలని పేర్కొన్నారు. హాజరుకాని అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

డిగ్రీలో ప్రవేశాలకు ఆహ్వానం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పెదవాగు ప్రాజెక్ట్ గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో స్పాట్ కౌన్సెలింగ్–2కు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.రోజా తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూ.. ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసే విద్యార్థులు సర్టిఫికెట్లు, ధ్రువీకరణ ప్రతాలతో ఈ నెల 20 లోపు కళాశాలలో అందించాలని సూచించారు.

రాగిజావ పంపిణీ

ములకలపల్లి: విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వ పాఠశాల్లో నూతనంగా ప్రవేశపెట్టిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని తిమ్మంపేట యూపీఎస్‌లో సర్పంచ్, ఉపసర్పంచ్ గౌరి లక్ష్మి, తాండ్ర అరుణ గురువారం ప్రారంభించారు. హెచ్‌ఎం శంకర్, గౌరి నాగేశ్వరరావు, పుప్పాల గోపి పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మణుగూరు రూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఓసీ2 పంప్ సెక్షన్‌లో కాంట్రాక్ట్ కార్మికుడు జన్న శ్రీనివాస్ పనిచేసి నాలుగు రోజుల క్రితం డెంగీతో మరణించగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఇఫ్టూ)అధ్యక్షులు మంగీలాల్ డిమాండ్ చేశారు. గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో సాంబశివరావు, హౌసింగ్, రామకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

మణుగూరు రూరల్: సినీనటుడు మహేష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకుని మహేష్‌బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గురువారం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. సాయిజీ, రాపాక కాంతారాజు, గోపి, ప్రదీప్, సర్వేష్, కాజా, వినయ్, వెంకటేష్, సాయి, సాత్విక్, పవన్, ప్రవీణ్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'డబుల్' దీక్ష

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువు కాలనీ వాసులు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం నిర్వహిస్తున్న నిరాహార దీక్ష గురువారంతో రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీలోని గుడిసెలలో జీవనం సాగిస్తున్న 50 నిరుపేద కుటుంబాలను అధికారులు రోడ్డుపై పడేశారని, ఇప్పటికైన ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీక్షలో అలవాల రాజా పెరియర్, సత్యనారాయణ, లత, హేమలత, సమ్మక్క, పార్వతి, కుమారి, కృష్ణవేణి, నిర్మలమ్మ

ఏకోపాధ్యాయులే శరణ్యమా?

వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

- 23 పాఠశాలల్లో ఒక్కొక్కరితోనే బోధన
- ఏళ్లుగా భర్తీకి నోచుకొని టీచర్ల పోస్టులు
- అంతంతమాత్రంగానే పాఠాలు



ఒకే ఉపాధ్యాయుడు పని చేస్తున్న పాకలగూడెం జీపీఎస్ పాఠశాల

అశ్వారావుపేటరూరల్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన అందిస్తున్నట్లు ప్రభుత్వం, విద్యాశాఖ చెబుతున్న మాటలకు వాస్తవాలకు పొంతన ఉండటం లేదు. విద్యార్థుల సంఖ్య ప్రకారం టీచర్లు లేకపోవడంతో, సింగిల్ టీచర్ల స్కూల్స్‌లో విద్యార్థులకు మెరుగైన బోధన అందని ద్రాక్షగానే మారుతుంది.

అశ్వారావుపేట మండలంలో మొత్తం 94 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలుండగా, వీటిలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో ఏకోపాధ్యాయులే (ఒకొక్కరే) విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఇరవై మూడు పాఠశాలలో మొత్తం 46 మంది ఉపాధ్యాయుల పోస్టులు ఉంటే గడిచిన కొన్నేళ్లుగా కేవలం 23 మంది ఉపాధ్యాయులే పని చేస్తున్నారు. ఒక్కడే ఉపాధ్యాయుడు ఉండటంతో అన్నీ తరగతులను ఆ ఒక్కరే పాఠాలు బోధిస్తున్న పరిస్థితి నెలకొంది. దాంతో అటు ఉపాధ్యాయులకు, ఇటు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. అన్నీ తరగతుల విద్యార్థులను ఒకే గదిలో కూర్చొబెట్టి బోధన అందిస్తుండటంతో విద్యార్థుల్లో గందరగోళం నెలకొంటుంది.

పాఠశాలలు ఇవే..

అధికారుల లెక్క ప్రకారం ఆ పాఠశాలలకు మొత్తం 59 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉండగా, 23 మందే విధులు నిర్వహిస్తున్నారు. ఏకోపాధ్యాయులు ఉన్న పాఠశాలల వివరాలను పరిశీలిస్తే.. మండలంలోని దిబ్బగూడెం, మద్దికొండ, అల్లిగూడెం, ఊసిర్లగూడెం, తోగూడెం, కన్నాయిగూడెం, వేదాంతపురం, కొత్త కావడిగుండ్ల, గోగులపూడి, గుంటిమడుగు, గంగారం, అటెండర్స్ కాలనీ, నందమూరినగర్ గ్రామాల్లోగల ప్రాథమిక పాఠశాలలు, అలాగే కేశప్పగూడెం, రమణక్కపేట ప్రాథమికోన్నత పాఠశాలలు, నల్లబాడు, గోపన్నగూడెం, సుద్దగోతులగూడెం, మేకలబండ, రామన్నగూడెం, కంట్లం, దబ్బతోగు కాలనీ, మొద్దులమడ గ్రామాల్లోగల జీపీఎస్ పాఠశాలల్లో గడిచిన కొన్నేళ్లుగా ఏకోపాధ్యాయులే విధులు నిర్వహిస్తున్నారు. ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్యను బట్టి ఒక్కో పాఠశాలలో ఇద్దరు నుంచి ఐదుగురు వరకూ విధులు నిర్వహించాల్సి ఉండగా ఒక్కక్కొరే ఉన్నారు. దీంతో ఇటు ఉపాధ్యాయులు, అటు విద్యార్థులు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మూతపడాల్సిందే..

ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు తనకు అత్యవసరమై సెలవు పెట్టినా, అనారోగ్యంతో హాజరు కాకలేకపోతే పాఠశాలలు మూత పడుతున్నాయి. కాంప్లెక్స్ సమావేశాలు, ప్రధానోపాధ్యాయుల సమావేశాలకు వెళ్లాలంటే ఆరోజు పాఠశాలకు సెలవు ప్రకటించాల్సి వస్తోంది. ప్రభుత్వబడుల్లో ఏకోపాధ్యాయుల కారణంగా పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా ఉంటున్నాయి. గడిచిన కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొందని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అదనంగా టీచర్లను కేటాయించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్‌ఎంసీ కమిటీ బాధ్యులు కోరుతున్నారు.

ఖాళీలపై నివేదిక ఇచ్చాం..



ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీకు ఉన్నతధికారులకు నివేదికలు అందించినట్లు ఎంఈవో పెండెకంట్ల కృష్ణయ్య అన్నారు. సింగిల్ ఉపాధ్యాయులు ఉన్నచోట్ల ఇబ్బంది పడే మాట వాస్తవమేనని, సెలవు పెడితే దగ్గర్లోని పాఠశాల నుంచి సర్దుబాటు చేస్తున్నట్లు చెప్పారు. పోస్టుల భర్తీతోనే ఈ సమస్యకు పరిష్కారమని, అప్పటి దాకా ఇబ్బందులు తప్పవన్నారు.

– పెండెకంట్ల కృష్ణయ్య ఎంఈఓ, అశ్వారావుపేట

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం..



స్థానికులతో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ, డీఎస్‌ఓ

బూర్గంపాడు: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఉంచుకుంటే రోగాలు దరిచేరవని డీఎల్‌పీఓ పవన్ కుమార్, డీఎస్‌ఓ ఇమ్మాన్యూల్ అన్నారు. జ్వరాలతో అల్లాడుతున్న సోంపల్లి గ్రామాన్ని, గ్రామంలోని వైద్యశిబిరాన్ని గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక పీహెచ్‌సీకి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎవరు నిర్లక్ష్యంగా ఇళ్ల వద్ద ఉండి విషమ పరిస్థితుల్లోకి వెళ్లొదన్నారు. ఇళ్లలో పడేసిన కొబ్బరిబోండాలు, పాత టైర్లు, పాత సామాగ్రిలో వర్షపునీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. జ్వరపీడితులు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీసాహితి, ఎంపీఓ సునీల్, హెచ్‌ఎస్ రమణమూర్తి, హరికిషన్, సర్పంచ్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు

సాక్షి ఎఫెక్ట్..



ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరిస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

అశ్వారావుపేట: 'లోవోల్టేజ్‌తో గృహోపకరణాలు దగ్ధం' అనే శీర్షికన గురువారం 'సాక్షి' లో ప్రచురితం అయిన కథనానికి స్పందించిన ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్‌లైన్‌కు గురువారం మరామ్మతులు నిర్వహించారు. కోతమిషన్ బజారులో లోవోల్టేజీ కారణంగా గృహోపకరణాలు దగ్ధమయ్యాయని కథనం ప్రచురితం కావడంతో ఆవీధిలోని లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరించారు.

ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

చర్ల: గోదావరి ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతర తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. ముంపు బాధితులపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తోందని, ఏటా వర్షాకాలంలో మూడు నెలల పాటు ముంపు ప్రాంతాలకు చెందిన ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బతకాల్సి వస్తోందన్నారు. నాయకులు మునిగెల శివ, చిమిడి సుజాత, కనితి భాను ప్రకాశ్, బోడా సందీప్, చిప్పనపల్లి శ్రీకళ, చల్లా బాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లోకి నిషేధించడం అప్రజాస్వామికం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

గుండాల: విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల రాకను నిషేధించడం అప్రజాస్వామికమని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. మండలకేంద్రంలో గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు ఎస్‌కె.షాహెద్, దుర్గం ప్రణయ్, బానోత్ నరేందర్‌లు మాట్లాడుతూ.. ఇటీవల సెక్రటేరియట్ ముట్టడిలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యాలయాల్లోకి విద్యార్థి సంఘాలు రావొద్దని ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీసీపీ వెంకటేశ్వర్లును తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాసిర్, రణదీప్ విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వస్త్రాల పంపిణీ



వస్త్రాలు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి

అశ్వాపురం: మండలంలోని సీతారాపురం మానవీయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు గురువారం ఎంపీపీ ముత్తినేని సుజాత–శ్రీనివాసరావు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ కుమారుడు నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించగా టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డ్‌కు సన్మానం



సమ్మయ్యతో పోలీస్ సిబ్బంది

భద్రాచలంఅర్బన్: భద్రాచలం యూనిట్లో హోంగార్డ్‌గా పనిచేస్తున్న యస్.తమ్మయ్య గురువారం పదవీ విరమణ పొందగా టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలు, కానిస్టేబుళ్లు తమ్మయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్స్ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుప్రసాద్, పీవీఎస్‌రావు, ఏఎస్సై అప్పారావు, హెడ్‌కానిస్టేబుల్స్ శంకర్, సూర్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఫైర్ ఆఫీసర్‌కు..



బాలకృష్ణను సత్కరిస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

ములకలపల్లి: ఫైర్ ఆఫీసర్‌గా పోస్టు సాధించిన చాపరాలపల్లికి చెందిన తురక బాలకృష్ణకు జెడ్పీటీసీ సున్నం నాగమణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు ఘనంగా సత్కరించారు. పర్వతనేని అమర్‌నాథ్, వెంకటేశ్వరరావు, చిన్నవెంకయ్య, తన్నీరు నాగయ్య, నున్నా జగదీశ్, మాచినేని మునీశ్వరరావు, పాలకుర్తి రత్నభూషణం. సుమిత్, ఖాదర్‌బాబా, అంజుం, బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

బూర్గంపాడు: మండలంలోని పినపాక పట్టినగర్ గ్రామ శివారులో కోడి పందేల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 8మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5 సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనలు, ఒక కోడి, రూ.17,810 నగదు స్వాధీనం చేసుకుని బూర్గంపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు .

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

బూర్గంపాడు: ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వేజ్ బోర్డు కమిటీ సభ్యులు సానికొమ్ము శంకర్‌రెడ్డి కోరారు. గురువారం జిల్లా వైద్యాధికారి శిరీషను ఆశావర్కర్లతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ శాలరీలు, వీక్లీ ఆఫ్ ప్రకటించాలన్నారు. వర్కర్లను పర్మనెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించాలని, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలిని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు పిలుపునిచ్చారు. సంఘం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహసీల్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, కీసరి జయ, నల్లి సుజాత, నాగలక్ష్మి, బొర్రా లలిత, పావని. కుంజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

గోపాలమిత్రలను ఉద్యోగులుగా గుర్తించాలి



వినతిపత్రం అందజేస్తున్న గోపాలమిత్రలు

చంద్రుగొండ : గోపాలమిత్రలను ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. తాజాగా రెవెన్యూశాఖలో ఉన్న వీఆర్‌ఏలను పశుసంవర్ధకశాఖలో సర్దుబాటు చేస్తున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను అర్హతను బట్టి గోపాలమిత్రలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ట్రెజరర్ కే ప్రసాద్, యాదగిరి రాము, సురేష్, నరేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'గృహలక్ష్మి' అమలుచేయాలి



చర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



దమ్మపేట: మాట్లాడుతున్న జెడ్పీటీసీ నాగమణి

చర్ల: అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, ఇళ్ల స్థలం లేని వారికి స్థలం కేటాయించి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం చర్లలో భారీ ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు రమేష్, నాయకులు రామారావు, పాడువుగంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, పామారు బాలాజీ, తాళ్లూరి కృష్ణ, కొమరం కాంతారావు, సాంబశివరావు, శ్యామల వెంకటేశ్వర్లు, సర్పంచ్ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణకు ఈ నెలా చివరి వరకు గడువు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. మండలంలోని నడికుడి గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. నాయకులు మర్మం చంద్రయ్య, శాఖ కార్యదర్శి సోయం కృష్ణమూర్తి, బాలకృష్ణ, కారం బజారు, కుర్సం రామచిట్టీ, ముర్రం దుర్గారావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువును పొడిగించాలని ములకలపల్లి జెడ్పీటీసీ , టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడగా పార్టీ మండలాధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, పొదిలి జ్యోతి, షుకుర్, వెలివెల శ్రీనివాసరావు, చిలకా శ్రీను పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: కుల ఆదాయం, నివాసం సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద గృహాలను మంజూరు చేయాలని సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ 8వ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అశోక్ నగర్, రెవెన్యూ కాలనీ, శ్రీలంక కాలనీ ప్రజలు పథకానికి ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించారు. పారేల్లి సంతోష్ కుమార్, శాఖ కార్యదర్శి పుణ్యవతి, రౌతు గణపతి అమ్మ, సూరమ్మ, గడ్డం రవణ, జ్యోతి, వెంకటమ్మ, సావిత్రమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంసీ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

మణుగూరు రూరల్ : సింగరేణి ఎంఎంసీ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ లబ్ధిదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎంసీ లబ్ధిదారుల సంఘం నాయకురాలు మేదరి పద్మ మాట్లాడుతూ... బొగ్గుగని కార్మికుల పదకొండో వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన వేతనాలను ఎంఎంసీ లబ్ధిదారులకు కూడా అమలు చేయాలన్నారు.

పరిమితికి మించి వైద్యం చేయొద్దు..

గుండాల: గ్రామాల్లోని ఆర్‌ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దని, రోగులు వస్తే ప్రభుత్వాస్పత్రికి తరలించాలని ఆళ్లపల్లి వైద్యాధికారి రేవంత్ అన్నారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు మండలంలోని క్లినిక్‌లను సందర్శించి ఆర్‌ఎంపీలకు అవగాహన కల్పించారు. ఎలాంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ప్రభుత్వాస్పత్రికి రావాలన్నారు.

ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన తహసీల్దార్

దమ్మపేట: తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ.ముజాహిద్ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును గురువారం తాటిసుబ్బన్నగూడెంలోని ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని భీమునిగూడెం , కొండాయిగూడెం గ్రామాలలో ఎర్రగుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను ఇచ్చారు. డాక్టర్ తన్మయి, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, హెచ్ఈఓ కృష్ణయ్య, ఆశలు పద్మ, తిరుపతమ్మ, ముంతాజ్, లక్ష్మి పాల్గొన్నారు.

హరితహారం



విద్యార్థులతో కలిసి మొక్క నాటుతున్న సిబ్బంది

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో గురువారం హరితహారం నిర్వహించారు. కమాండెంట్ ప్రశాంత్ దార్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పంచప్రాణ్ షపథ్ నిర్వహించారు. అనంతరం క్యాంపు సమీపంలో మడోన్నా పాఠశాలలో వివిధ రకాల మొక్కలను అసిస్టెంట్ కమాండెంట్ ఆర్‌కె చౌరాసియా చేతుల మీదుగా నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, మడోన్నా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అదనపు వైద్యాధికారిని నియమించాలి

గుండాల: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో అదనపు వైద్యాధికారిని నియమించాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శిక రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ప్రభుత్వాస్పత్రిని సందర్శించి సర్వే చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే వైద్యాధికారి ఉండడంతో ఆయన సెలవుపై వెళ్లిన క్రమంలో రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, తాటి రమేష్, ఊకె శ్రావణ్, కల్తి ప్రమోద్, ఈసం రమేష్ పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

మణుగూరు రూరల్ : ఉపాధ్యాయుల సమస్యలపై ఆదివారం టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బి.శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సభకు టీటీఎఫ్ నాయకుల, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర కిషన్, మండలాధ్యక్షుడు బి.రాము, ప్రధాన కార్యదర్శి మధుకర్, కోశాధికారి రాందాస్, ఉపాధ్యక్షుడు సురేష్, సభ్యులు నరేష్, సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు



జెండా ఎగురవేస్తున్న నాయకులు

మణుగూరు రూరల్: యూటీఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మణుగూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకులు మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు షేక్ మీరాహుస్సేన్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా యూటీఎఫ్ నిరంతరం పోరాడుతూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం సీతారామయ్య, ఉపాధ్యక్షుడు విజయలక్ష్మీ, వెంకన్న, కోశాధికారి ఇంద్రసేనారెడ్డి, బానోత్ భాస్కర్, నిట్ట రాంబాబు, కుమారస్వామి, రత్నప్రసాద్, స్వరూపరాణి, పూజిత, జయమ్మ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.